తొలి వెలుగు

శుక్రవారం, 24 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

## వరుణుడి వేట



**హైదరాబాద్, తొలివెలుగు :** తెలంగాణను వరుణుడు వదలనంటున్నాడు. ఇంకో మూడురోజులపాటు వర్షాలు తప్పవని హెచ్చరించారు వాతావరణశాఖ అధికారులు. ఉత్తరఛత్తీస్‌గఢ్‌పరిసరాల్లో కొనసాగిన ఉపరితల అవర్తనం దక్షిణ ఛత్తీస్‌గఢ్‌కు షిఫ్ట్ అయిందని..సముద్ర మట్టం నుండి 5.8కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మోడీజీ..ఇదెలా వుంది?



**ఢిల్లీ,తొలివెలుగు:** యూఎస్ జర్నీ సమయంలో ఫ్లైట్‌లోనూ బిజీగా పనిచేస్తున్న ప్రధాని మోడీని, నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రితో పోలుస్తూ ఉన్న ఫోటోను బీజేపీ సోషల్ మీడియాలో వైరల్ చేస్తోంది. దీంతో..తామేం తక్కువ తిన లేదని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక గాంధీ,రాజీవ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఫ్లైట్‌లో బిజీగా ఉన్న ఫోటో షేర్ చేసి కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడీ ఫోటో వైరల్ అవుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఢిల్లీకి..మళ్లీ మళ్లీ



**హైదరాబాద్, తొలివెలుగు:** సీఎం కేసీఆర్ మళ్లీ హస్తిన బాట పట్టనున్నారు. ఢిల్లీ పర్యటన ఈ నెలలో కేసీఆర్ కు ఇది రెండోసారి కావటం విశేషం. కేసీఆర్ ఇవాళ ఢిల్లీ వెళ్లే అవకాశం కనపడుతోంది. రెండ్రోజుల పాటు కేసీఆర్ ఢిల్లీలోనే ఉండనున్నారు. ఈసారి పర్యటన సందర్భంగా మరికొందరు కేంద్రమంత్రులను కేసీఆర్ కలిసే అవకాశం ఉన్నట్లు సీఎంవో వర్గాలంటున్నాయి. సీఎంతో పాటు డీజీపీ, సీఎస్ కూడా కేసీఆర్ వెంట ఢిల్లీ వెళ్లబోతున్నట్లు సమాచారం. ఈ నెల 26న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆద్వర్యంలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఉంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అనుకున్నదొక్కటి..!

## ● ముందు నుయ్యి.. వెనుక గొయ్యి












- ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెంచాల్సిందేనా..!
- ఛార్జీల బాదుడుపై సర్కార్ టెన్షన్
- హుజూరాబాద్ ఎన్నిక వేళ..!
- ప్రతిపక్షాలకు అస్త్రం ఇచ్చినట్టేనా?
- పోనీ పెంచకుంటే..ఖజానా గతి ఏంటి?
- దళిత బంధుతో పీకల్లోతు సమస్యలు

**హైదరాబాద్, తొలివెలుగు:** వ్రతం చెడ్డా ఫలితం దక్కాలి అంటారు..కానీ పాపం హుడావుడి నిర్ణయాలతో సారుకు దళితబంధు వ్రతమూ చెడేలా కనిపిస్తోంది..అటు హుజూరాబాద్ ఫలితమూ దక్కేలా లేదు. ఎందుకంటే మరీ ముఖ్యంగా దళితులెవరూ దళిత బంధు అమలును నమ్మటం లేదు. ఎంత మందితో ఎన్నిరకాల మీటింగ్‌లు పెట్టినా..హామీల అమలులో సీఎం కేసీఆర్ ట్రాక్ రికార్డ్ పరిగణనలోకి తీసుకున్న దళిత వర్గం సారు భవిష్యత్‌పై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అటు..ఖాళీగా వెక్కిరిస్తున్న బొక్కసాన్ని నింపుకోవటానికి సామాన్యులను బాదటం ఒక్కటే దారి అనుకుంటున్న కేసీఆర్ పరిస్థితి ఇప్పుడు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఇప్పుడు టీఆర్ఎస్ వర్గాలను వేధిస్తున్న ప్రశ్నలివే. ఛార్జీల పెంపుపై తీసుకోబోతున్న నిర్ణయం హుజురాబాద్ ఉప ఎన్నికపై పడనుందా..? అక్టోబర్ లో ఉప ఎన్నిక షెడ్యూల్ వస్తే మొదటికే మోసం వస్తుందని కేసీఆర్ భయపడుతున్నారా..? తానే ప్రతిపక్షాలకు అస్త్రం అందివ్వ కూడదని ఆలోచిస్తున్నారా..? కానీఖజానా నిండకపోతే వచ్చే అనర్ధాలుటెన్షన్ పెడుతున్నాయా? త్వరలో ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు పెంచబోతున్నాం అంటూ సీఎం కేసీఆర్ ఇప్పటికే హింట్ ఇచ్చేశారు. పైకి క్యాబినెట్ నిర్ణయం అని చెప్పినా కేసీఆర్ మాటే శాసనం అనేది అందరికీ తెలిసిందే. సో... చార్జీలు పెంచటం దాదాపు ఖాయం. ఫలితంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యుద్ధానికి సిద్ధం

### ● నేటి నుంచి అసెంబ్లీ



**హైదరాబాద్, తొలివెలుగు:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి జరగనున్నాయి. ఇక ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే నడిచే ఛాన్స్‌ఉంది. హుజూరాబాద్ ఉప ఎన్నిక, దళిత బంధు, వైట్ ఛాలెంజ్ సహాపలు అంశాలపై ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు సంధించే ఛాన్స్ ఉంది. అలాగే దళిత బంధుకు చట్టబద్ధత కల్పించే బిల్లుతో పాటు మరో ఏడు బిల్లులు సభ ముందుకు వస్తాయని తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఢిల్లీలో తేల్చుకుంటారా!



**ఢిల్లీ, తొలివెలుగు:** ఏపీ,తెలంగాణ రాష్ట్రాల మధ్య వాటర్ వార్ కొనసాగుతూనే ఉంది. నేతల మాటల యుద్ధం తర్వాత ఇష్యూ కోర్టు పరిధికి చేరింది. అటు..ఇరు రాష్ట్రాల అభ్యంతరాలపై కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఇప్పటికే సీఎం కేసీఆర్, జగన్‌లతో వేర్వేరుగా సమావేశం అయ్యారు. ఫోన్‌లోనూమాట్లాడారు. అయితే,ఈనెల 26న ఢిల్లీలో కేంద్రహోంమంత్రి ఆధ్వర్యంలో జరిగే మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల భేటీ కోసం సీఎం కేసీఆర్ 24నే ఢిల్లీ వెళ్లనున్నారు. అసెంబ్లీ సమావేశాలు మొదలవుతున్నప్పటికీ సీఎం కేసీఆర్ మూడు రోజుల పాటు ఢిల్లీ టూర్ పెట్టుకున్నారు. 25వ తేదీన కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో సమావేశం అవుతారని తెలంగాణ సీఎంవో వర్గాలు అధికారికంగా కూడా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అగ్రరాజ్యంలో.. బిజీబిజీగా





**వాషింగ్టన్, తొలివెలుగు:** ప్రధాని నరేంద్రమోడీ మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్లారు. వాషింగ్టన్‌లో ప్రధానికి ఘన స్వాగతం లభించింది. క్వాడ్ సదస్సులో పాల్గొనేందుకు అమెరికా చేరిన ప్రధాని మొదటి రోజు నుండే బిజీబిజీగా గడపనున్నారు. తొలిరోజు ఆస్ట్రేలియా ప్రధానితో పాటు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, గ్లోబల్ సీఈవోలతో సమావేశం అవుతున్నారు. భారత్‌తో సంబంధాలు, రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలు,ఇండియాలో పెట్టుబడులకు సంబం ధించి ప్రధాని చర్చలు జరపనున్నారు. ఈ చర్చల సందర్భంగా ఆఫ్ఘనిస్తాన్‌లో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వరదలో సిరిసిల్ల

## అభివృద్ధి ఇదేనా..?



**గంభీరావుపేట, తొలివెలుగు:** కాంగ్రెస్ సహా ఇతర పార్టీలను కేసీఆర్ హోల్‌సేల్‌గా కొనేశారన్నారు బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఆయన ప్రసంగించారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్న ఆయన..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మేమే తేలుస్తాం



**ఢిల్లీ, తొలివెలుగు:** పెగాసస్ స్పైవేర్‌తో ఫోన్స్ హ్యాక్ చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. పెగాసస్ పై కేంద్రాన్ని అఫిడవిట్ దాఖలుచేయాలని సుప్రీం కోరగా..ఇది దేశ రహస్యాలకు సంబంధించిన అంశమని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మన జాతకమేంటి?





**హైదరాబాద్, తొలివెలుగు:** టీఆర్ఎస్ పాలనపై జనం ఏమనుకుంటున్నారు..?వారి మూడ్ ఎలా ఉంది..?మన నిర్ణయాలపై ఎలాంటి స్పందన ఉంది?ఇంతకీ మళ్లీ ఛాన్స్ ఇస్తున్నారా..లేదా..? ఇవీ ఇప్పుడు గులాబీ బాస్‌ను వేధిస్తున్న ప్రశ్నలు. ఇంచుమించు ఇవే అంశాలతో కేసీఆర్ రెగ్యులర్ గా సర్వేలు చేయించుకుంటారు. ఎన్నికలున్నా లేకపోయినా సర్వేలు కొనసాగుతుంటాయి. అయితే, తాజాగా కేసీఆర్ టీం సర్వేలు షురూ చేసినట్టు తెలిసింది. ఈసారి చేస్తున్న సర్వేలు ఎంతో కీలకమైనవి అని టీఆర్ఎస్ భవన్ వర్గాలంటున్నాయి. కొత్తగా మొదలుపెట్టిన దళిత బంధుపై జనం ఏమనుకుంటున్నారు,రేవంత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత జనం

- సారు..కారు..సర్వేలు షురూ
- రేవంత్ ఎఫెక్ట్ ఎలా ఉంది..?
- జనం మూడ్ ఏంటి..!
- ఇప్పటికీ మనల్నేనమ్ముతున్నారా?
- మన నిర్ణయాలపై స్పందన ఎలా ఉంది?
- జనంలో వ్యతిరేకతకు కారణమేంటి?

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏడాదికి 923 కోట్లు




**లిస్బన్, తొలివెలుగు:** క్రీడాకారుల్లో అత్యధికంగా సంపాదిస్తున్న వారి జాబితా విడుదల చేసింది ఫోర్బ్స్. ఈసారి పోర్చుగల్ ఫుట్ బాలర్ క్రిస్టియానో రొనాల్డో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇతను ఏడాదికి 125 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నాడు. అంటే మన కరెన్సీలో రూ.923 కోట్లు అన్నమాట.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు

శుక్రవారం, 24 సెప్టెంబర్ 2021

# మనుషులేనా.. అసలు?

## ● బాలికపై 29మంది అత్యాచారం

- మహారాష్ట్రలో షాక్‌కు గురిచేసే ఘటన
- 15 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్
- మనిషన్నవాడు సిగ్గుతో తలదించుకునేలా!
- 25 మంది రేపిస్టుల అరెస్ట్
- కామపిశాచుల్లో ఇద్దరు మైనర్లు కూడా!





**థానే, తొలివెలుగు:**

దేశం అత్యాచార ఘటనలతో అట్టుడుకిపోతోంది. హైదరాబాద్ గిరిజన బాలిక ఘోరం మరచి పోకముందే, తాజాగా మహారాష్ట్ర లో అత్యంత క్రూరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. 15 సంవత్సరాల బాలికపై 29మంది మృగాళ్లు అత్యాచారం చేశారు. అదికూడా కొన్ని నెలల పాటు. ఈ సామూహిక అత్యాచారంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. థానే జిల్లాలోని డోంబివలి గ్రామానికి చెందిన 15సంవత్సరాల అమ్మాయికి అదే గ్రామానికి చెందిన అబ్బాయి ప్రేమ పేరుతో దగ్గర య్యాడు. ఆ తర్వాత ఆమెను లొంగదీసుకున్నాడు. ఆ అమ్మాయితో కలిసిన సమయంలో రహస్యంగా వీడియోలు తీసి బయటకు చెప్తే వీడియో అందరికీ పంపుతానంటూ అనేక రకాలుగా హింసించటం మొదలుపెట్టాడు. ఆ తర్వాత అదే వీడియో కొందరి చేతికి చిక్కింది. వాళ్లు కూడా బెదిరించి డోంబివలితో పాటు బద్లాపూర్, రబేల్, ముర్బాద్ లలో గత జనవరి నుంచి అత్యాచారం చేస్తూ వచ్చారు. అలా ఆమెపై

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# కామపిశాచి.. ఆ క్యాబ్ డ్రైవర్



బెంగళూరు, తొలివెలుగు: బెంగళూరులో ఒక దారుణం వెలుగుచూసింది. క్యాబ్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ యువతి పోలీసుల్ని ఆశ్రయించింది. జార్ఖండ్‌కు చెందిన బాధితురాలు బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంది. పార్టీ కోసం స్నేహితురాలి ఇంటికి వెళ్లి అయిపోయాక..మురుగేష్ పాళ్యలోని తన ఇంటికి వెళ్లేందుకు క్యాబ్ బుక్ చేసుకుంది. అయితే..క్యాబ్ డ్రైవర్ యువతి ఇంటి సమీపంలోని ఖాళీ ప్రదేశంలో ఆపి అత్యాచారం చేశాడు. తర్వాత కారులో నుంచి బయటకు తోసేసి వెళ్లిపోయాడు. నిందితుడిని ఆంధ్రప్రదేశ్ కు చెందిన దేవరాజ్‌గా గుర్తించారు. క్యాబ్ ఎక్కిన వెంటనే యువతి నిద్రపోయిందని..దీంతో డ్రైవర్ ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని వివరించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ప్రభుత్వానికి లక్ష జరిమానా!



ఢిల్లీ, తొలివెలుగు: జగన్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయనందుకు సుప్రీం లక్ష రూపాయల జరిమానా విధించింది. దేవి సీఫుడ్స్ లిమిటెడ్ కేసులో ఈ జరిమానా పడింది. దేవీ సీఫుడ్స్ కేసులో ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. అయితే సుప్రీంలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. హైకోర్టు ఆదేశాలు అమలు చేయకుండా ధిక్కరణ మినహాయింపు ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం కోరగా..విచారణ అనంతరం ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు లక్ష జరిమానా విధించింది. హైకోర్టు తీర్పును అమలు పర్చాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# జడ్జిని కావాలనే చంపేశారు




**ఢిల్లీ, తొలివెలుగు:** జార్ఖండ్‌లో రోడ్డు పక్కన మార్నింగ్ వాక్ చేస్తున్న ఓ జిల్లా న్యాయమూర్తిని ఆటోతో ఢీకొట్టి చంపిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కావాలనే ఢీకొట్టినట్లుగా సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డైంది. దీనిపై హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించగా.. సీబీఐ నివేదికను సమర్పించింది. ఆటోతో కావాలనే ఢీకొట్టి చంపినట్లు సీబీఐ నిర్ధారించింది. ఫొరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ప్రశ్నించిన తర్వాత ఇది హత్యగా తేల్చారు. అయితే, ఇంత దారుణంగా ఎందుకు చంపారు అనే అంశంపై ఇంకా విశ్లేషణ కొనసాగుతుందని... గుజరాత్‌లో జరిపిన నార్కో అనాలసిస్ ఫలితాల మదింపు జరుగుతుందని సీబీఐ తన నివేదికలో పేర్కొంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# కెప్టెన్‌కు సీఎం షాక్..



**చండీగఢ్, తొలివెలుగు:**

మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తున్న పంజాబ్ కొత్త సీఎం చరణ్ జీత్ సింగ్ చన్నీస్పీడ్ మరింత పెంచారు. కాంగ్రెస్ సర్కార్ ఇష్టానుసారంగా తమ మనుషులను ప్రభుత్వంలో పెట్టిందని, దుబారా ఎక్కువైందని వస్తున్న ఆరోపణలకు చన్నీ సమాధానం ఇచ్చారు. కెప్టెన్ హాయంలో నియమితులైన 13మంది ఓఎస్డీలు, సలహాదారులను కొత్త సీఎం డిస్మిస్ చేశారు. 15రోజుల్లోగా అధికారిక గెస్ట్ హౌస్‌లు ఖాళీ చేయాలన్నారు. అంతేకాదు కెప్టెన్ కు ఇచ్చిన అధికార వాహనం, సెక్యూరిటీని కూడా కొత్త సీఎం తగ్గించేశారు..

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# నీట్‌గా స్కెచ్.. కానీ అడ్డంగా..!






- సీబీఐ ట్రాప్‌లో నీట్ స్కాం దొంగలు
- మెడికల్ ఎంట్రన్స్ స్కాం గుట్టురట్టు
- నాగ్ పూర్ లో కోచింగ్ సెంటర్ నిర్వాకం
- ఒక్కో అభ్యర్థి నుంచి రూ.50 లక్షలు
- నకిలీ అభ్యర్థులతో పరీక్ష రాసేలా..!

**నాగ్‌పూర్, తొలివెలుగు:**

మెడికల్ కోర్సుల్లో జాతీయ స్థాయిలో ప్రవేశం కోసం ఈనెల 12న నీట్ పరీక్షను నిర్వహించారు. అయితే నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఈమధ్యే తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశంలోని ప్రధాన సమస్యల్లో నీట్ కూడా ముఖ్యమైందని..దీన్ని రద్దు చేయాలని అంటోంది స్టాలిన్‌ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే నీట్ పరీక్షలో భారీ స్కాం వెలుగు చూసింది. మహారాష్ట్ర నాగ్‌పూర్‌కు చెందిన ఓ కోచింగ్ సెంటర్ పెద్ద ప్లానే వేసి దొరికిపోయింది. విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పిస్తాం..నకిలీ వ్యక్తులతో పరీక్ష రాయిస్తామంటూ ఐదు సెంటర్ల పరిధిలో ఒప్పందాలు చేసుకుంది సదరు కోచింగ్ సెంటర్. అయితే ఈ విషయం పరీక్ష జరగడానికి ముందే లీక్ అయింది. సీబీఐ ఎంట్రీ ఇచ్చి పక్కాగా తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలోనే కోచింగ్ సెంటర్ డైరెక్టర్, కొంతమంది విద్యార్థులపై కేసు నమోదు చేసింది. అడ్మిషన్ కోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ. 50 లక్షల వరకు వసూలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు గుర్తించారు అధికారులు. విద్యార్థుల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ లతో ఫొటోలు మార్ఫింగ్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# చిత్రగామ్‌లో ఎన్‌కౌంటర్

శ్రీనగర్, తొలివెలుగు: జమ్మూకాశ్మీర్ చిత్రగామ్‌లో ముష్కరుల కాల్పులకు ప్రతీకారం తీర్చుకున్నాయి భారత బలగాలు. ఓ ఉగ్రవాదిని హతమార్చాయి. బుధవారం రాత్రి ఉగ్రమూకలు కాల్పులకు తెగబడ్డాయి. ఈ కాల్పుల్లో ఓ పౌరుడు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వేట కొనసాగించాయి. రాత్రి నుంచి సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ క్రమంలో ఓ ఉగ్రవాదిని హతమార్చారు భారత సైనికులు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# చెన్నమనేని కేసు వాయిదా

హైదరాబాద్, తొలివెలుగు: వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ భారత పౌరసత్వంపై కేసు మరోసారి వాయిదా పడింది. ఈ కేసులో ఇప్పటికే కేంద్రం తన వాదనలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడే అని తేల్చి చెప్పగా, అతడిని అనర్హుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ బలంగా వాదిస్తున్నారు. అయితే, ఈ కేసును ప్రత్యక్షంగా వినాలని చెన్నమనేని కోర్టును కోరారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# రక్తదారులు..ఇద్దరు సీరియస్

యాదాద్రి, తొలివెలుగు: చౌటుప్పల్ లక్కారం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 14 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. బస్సు కాకినాడ నుంచి హైదరాబాద్ వెళ్తోంది. యాక్సిడెంట్ కారణంగా హైవేపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే అదే సమయంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# సీఎం కుర్చీ కూడా ఇచ్చేయ్

విజయవాడ, తొలివెలుగు: కృష్ణపట్నం, గంగవరం, మచిలీపట్నం పోర్టులను జగన్ సర్కార్ అదానీ గ్రూప్ కు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. పోర్టులతో పాటు విమానాశ్రయాలు, విద్యుత్ సంస్థలు అన్నీ ఒక్క అదానీకే అప్పగించడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. ఏపీలో పెద్ద సంస్థలు ఏవీ లేవా..? అయినా..గుజరాత్‌కు చెందిన సంస్థలకే అన్నీ అప్పగించడం వెనుక రహస్యమేంటి అంటూ నిలదీశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# 11మంది స్మగ్లర్ల అరెస్ట్

వరంగల్, తొలివెలుగు: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో మూడు వేర్వేరు సంఘటనల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న 11మందిని అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు 32లక్షల విలువైన 318 కిలోల గంజాయితో పాటు రెండు కార్లు, మూడు ఆటోలు, 11 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# అరకోటికి కుచ్చుటోపీ

హైదరాబాద్, తొలివెలుగు: సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. తాజాగా డైమండ్స్ ట్రేడింగ్ పేరుతో ట్రాప్‌చేసిన కేటుగాళ్లు అరకోటికి టోపీ పెట్టారు. మాదన్నపేటకి చెందిన అబ్దుల్ ఆదిల్‌కి కాల్ చేసి డైమండ్స్ ట్రేడింగ్‌లో నాలుగైదు రెట్లు లాభాలు వస్తాయి అంటూ ముగ్గులోకి లాగారు. అంతే కాకుండా ఒక యాప్‌ని డౌన్లోడ్ చేయించి పెట్టుబడికి అత్యధిక లాభాలువస్తున్నట్టు యాప్‌లో చూపిస్తూ...మొత్తం 43 లక్షలు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. తర్వాత హౌయాప్ లింక్‌ను డిలీట్ చేయడంతో మోసపోయానని అబ్దుల్ గ్రహించాడు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# దొరా..డెంగ్యూను పట్టించుకోరా?



**హైదరాబాద్, తొలివెలుగు:** ఓ వైపు కరోనా, మరో వైపు డెంగ్యూ కేసులు తెలంగాణ ప్రజలను కలవరపెడుతున్నాయి. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు అదేదీ తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలసంఖ్యలో జనం డెంగ్యూ తో ఆసుపత్రిల బారిన పడుతున్నారు. ఒకే బెడ్‌పై ఇద్దరు, బెడ్స్ లేక నేలపైన మరికొంత మంది, ఇలా నానా అవస్థలు పడుతున్నారు. సర్కారు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరొత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శలు వస్తున్నాయి. అధికారుల వైఖరీ అలాగే వుంది. ఆఖరికి ప్రజారోగ్యంపై హైకోర్ట్ ఆదేశిస్తే తప్ప స్పందించేలా కనిపించటం లేదు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ఆ ఎస్ఐని సస్పెండ్ చేయాలి

**సూర్యాపేట, తొలివెలుగు:** సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం గుర్రంపోడుతండాలో ఇటీవల టీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడిన మూడావత్ శీను కుటుంబ సభ్యులను ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. టీఆర్ఎస్ నాయకుల భూకబ్జాలను అడ్డుకుంటున్నారనే నెపంతో, అమాయక గిరిజనులపై స్థానిక ఎంపీపీ దాడి చేశారని ఉత్తమ్ మండిపడ్డారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/